# అనుకోకుండా

స్వాతి కుమారి బండ్లమూడి



**మ్యూజింగ్:** అనుకోకుండా (8)

**రచన:** స్వాతి కుమారి బండ్లమూడి

ప్రచురణ: కినిగె పత్రిక http://patrika.kinige.com

కాలం: అక్టోబరు 2014

శాశ్వత లింకు : http://patrika.kinige.com/?p=3906

©Author.

**What can you do with this document?**

Read it!
Store this PDF on your device.
Share the link with your friends
Share this PDF with your friends via personal communication (e.g. email)
Take printouts for personal use

**What is not allowed by Owner of this document?**
Editing the document. No page to be removed or added.
Distributing to public (instead kindly share the link to Kinige given above)

మీరడగొచ్చు– ఇదంతా ఎలా జరిగిందని?

పెద్ద విషయమేం కాదు; ఒక మూసిన తలుపు, ఒక తెరుచుకోని గోడ. కానీ ఇదంతా జరిగింది వాటికి బయట. గోడలకి, తలపులకీ, ఇళ్లకీ, ఊరికి అవతల. అక్కడున్నది కాలవ కాదు కొలననీ, అందులో ఈదేవి కొంగలు కాదు హంసలనీ మేం బాగా వాదించుకున్న తర్వాతనుకుంటా. గడ్డివాముకీ, చింతచెట్టుకీ, బీరపూల పాదుకీ కాస్త దూరంగా వెళ్ళాక కావచ్చు.

★

రోజూలాగే ఊరిచివర నీరెండిన బావిదాకా నడుచుకుంటూ వెళ్ళాం. ఎప్పట్లానే గుప్పెళ్లతో కాస్త మట్టి అందులోకి విసురుతూ ఉన్నాం కాసేపు. ‘ఇంకెంత, మరో నాల్రోజుల్లో నిండిపోతుంది’ అనుకుని బావిగట్టుపై కూర్చున్నాం.

అప్పుడన్నావు చిన్నగా, దాదాపు గొణుగుతూ “మనం మనుషులం. ఇందాకే తెలిసింది. ఆ తలుపులు గోడలు దాటి నడుస్తూ వస్తున్నామా? అప్పుడే – మనం కోతులం, కుక్కలం కాదు.”

ఒప్పుకోలేదు నేను. మోచేతులు, కాలిమడమలూ చూపించాను “ఐతే ఈ దెబ్బలేంటి? ఎందుకు కమిలిపోయాయి ఇలా? చాలాసార్లు మనం కుక్కలం కూడా కాదు, కేవలం వస్తువులం, కానీ కొన్ని సార్లు మాత్రం నువ్వన్నట్టు, ఆ వస్తువుల్ని వాడుకున్నందుకు మాత్రమే మనుషులం. అర్థం కానట్టు నటించకు” అని అరిచాను.

★

తలమీద తూనీగలు గిరికీలు కొడుతున్నాయి, ఐనా వాన కురవదని మనకి తెలియకపోతేగా? మేకలమంద ఆగనంతమాత్రాన గట్టు పక్కన గడ్డి పెరగడం మానదని అనిపించకపోతేగా? మర్రిఊడలు పట్టుకు ఉయ్యాలూగి పిల్లలెళ్ళిపోయారు. తామరతుళ్ళని గోళ్లతో గిల్లి దండలల్లి అక్కడే వదిలేసి వెళ్ళారు. ఇవిగో, వాళ్ళు మనకోసమే వదిలెళ్ళారు అంటే బాగా నవ్వావు. కాసేపలా నవ్వుతూనే ఉన్నాం. చెరువు పక్కన మైలురాయి మీద తొలిచిన గీతలకన్నా రాలిన రావి ఆకుల వయసు ఎక్కువనగానే నీక్కోపమొచ్చింది. ఆ తర్వాత మనం చాలాసేపు

మాట్లాడుకోలేదు. కనీసం వాదించుకోలేదు. “ఏవుందక్కడ? ఒక పిచ్చి చెట్టూ రెండు బండరాళ్ళూ...” అని ఆ కళ్ళులేని తాత అరుస్తూ

వెళ్ళిపోయాక కదూ మనం బెదిరిపోయి గట్టిగా చేతులు పట్టుకున్నాం?

అప్పుడు జరిగింది అసలదంతా.

★

ఇదంతా విని ఇక ఎప్పటికీ మీరడక్కపోవచ్చు – ఇంతకీ అసలక్కడ ఏం జరిగిందని?

★

For Latest Telugu Books - Visit now:
Kinige.com